# KCP SIDDHARTHA ADARSH RESIDENTIAL PUBLIC SCHOOL

Kanuru, Vijayawada – 520 007

**FORMATIVE ASSESSMENT – I (PAPER PEN TEST) 2014–15**

Class : IX  Marks : 30

Sub : Telugu  Time : 1 Hr.

## మొదటి భాగము

1. ఈ క్రింది గద్యాంశమును చదివి, దిగువున ఇచ్చిన జవాబులో సరైన దానిని ఎన్నుకొని వ్రాయండి:- 5 × 1 = 5మా

ఆధునిక ఆంధ్ర సాహిత్య ప్రపంచములో శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు మహోన్నత గిరి శిఖరం వంటివారు. వీరు క్రీ.శ. 1895 సెప్టెంబరు 10వ తేదీన కృష్ణాజిల్లా నందమూరు గ్రామములో జన్మించారు. సమీపములో నున్న బందరు పట్టణములో కళాశాల విద్యనభ్యసించారు. ఆ సమయంలోనే విశ్వనాథ వారికి చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారి గురుత్వం లభించడం ఒక మహాభాగ్యం. ఆ పిమ్మట గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేసినారు. ఆ దినములలోనే సుప్రసిద్ధ నటుడు శ్రీ ఎన్.టి. రామారావు, జగ్గయ్య, కె.వి.ఎస్.శర్మ వంటి కళాకారులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారికి శిష్యులైనారు. వివిధ ప్రక్రియలలో శ్రీ విశ్వనాథ వారు వ్రాసినన్ని గ్రంథములు మరి ఏ ఒక్క కవియూ వ్రాయలేదనుటలో అతిశయోక్తి కించిత్తునూ లేదు. మహాకవి శ్రీశ్రీ ''శ్రీనాథుడంతటి గొప్పవాడు విశ్వనాథ సత్యనారాయణ'' అని కీర్తించాడు. వీరు వ్రాసిన ''రామాయణ కల్పవృక్షము'' అనే కావ్యానికి జ్ఞానపీఠ్ అవార్డు లభించింది. మొట్టమొదటి జ్ఞానపీఠ్ అవార్డు అందుకొన్న తెలుగు కవి విశ్వనాథవారు. వీరు వ్రాసిన ''వేయి పడగలు'' అనే నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించుటయే కాక, హిందీ, మరాఠీ, మొ॥న భాషలలోనికి సైతము అనువదింపబడినది. మన మాజీ ప్రధానియైన శ్రీ పి.వి.నరసింహారావు గారు దీనిని ''సహస్రఫణ్'' అను పేరుతో హిందీలోకి అనువదించారు. విశ్వనాథ వారికి లభించిన ''కవిసామ్రాట్'' అను బిరుదు మిక్కిలి సార్థకము. క్రీ.శ. 1976 ప్రాంతములో ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా వీరు పనిచేసినారు. వీరు క్రీ.శ. 1976 అక్టోబరు 18వ తేదీన ఆంధ్రసాహితీ లోకమునంతయు దుఃఖ సాగరములో ముంచి స్వర్గస్థులైరి.

ప్రశ్నలు:

1. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు ఏ గ్రామములో జన్మించారు? (   )
   అ. నందమూరు  ఆ. కృష్ణ  ఇ. బందరు  ఈ. గుంటూరు
2. విశ్వనాథ వారికి ఎవరు గురువుగా లభించారు? (   )
   అ. చెళ్లపిళ్లవేంకటశాస్త్రి  ఆ. తిరుపతి శాస్త్రి  ఇ. కె.వి.ఎస్.శర్మ  ఈ. ఏదీకాదు
3. ''శ్రీ నాథుడంతటి గొప్పవాడు విశ్వనాథ సత్యనారాయణ'' అని కీర్తించిన కవి ఎవరు? (   )
   అ. దాశరథి  ఆ. శ్రీ శ్రీ  ఇ. గురజాడ  ఈ. నారాయణరెడ్డి
4. జ్ఞానపీఠ్ అవార్డు అందుకొన్న మొట్టమొదటి తెలుగు కవి ఎవరు? (   )
   అ. శ్రీనాథుడు  ఆ. విశ్వనాథ సత్యనారాయణ  ఇ. రామాయణ కల్పవృక్షం  ఈ. వేయిపడగలు
5. శ్రీ పి.వి.నరసింహారావు ''వేయి పడగల''ను ఏ పేరుతో హిందీలోకి అనువదించారు? (   )
   అ. కవిసామ్రాట్  ఆ. సహస్రఫణ్  ఇ. చెలియలి కట్ట  ఈ. ఏదీ కాదు

2. ''మాతృభాషలో విద్యాబోధన'' - అను అంశమును గురించి 15 పంక్తులలో వ్యాసాన్ని వ్రాయండి. 1 × 5 = 5మా

3. ఈ క్రింది వాటికి సరైన పర్యాయపదములను గుర్తించండి. 3 × 1 = 3మా

1. పోరితము = ( )

అ. నేస్తాలు, మిత్రులు ఆ. సందేహం, నిస్సందేహం ఇ. కలహము, యుద్ధము ఈ. క్షితి, క్రతువు

2. చలికొండ = ( )

అ. పువ్వు, కుసుమం ఆ. కిసలం, కిసాలము ఇ. హిమగిరి, చలిమల ఈ. సంతోషం, ఆనందం

3. ధరిత్రి = ( )

అ. భూమి, ధరణి ఆ. ప్రయోజనము, పని ఇ. మాట, పలుకు ఈ. అనురాగం, ప్రేమ

4. ఈ క్రింది ప్రకృతులకు సరియైన వికృతులను గుర్తించండి? 2 × 1 = 2మా

1. గౌరవం = ( )

అ. గర్వం ఆ. గేయం ఇ. రవం ఈ. గారవం

2. ఆశ్చర్యం = ( )

అ. ఆర్య ఆ. చేరవు ఇ. శరం ఈ. అచ్చెరువు

## రెండవ భాగము

5. ''ప్రేరణ'' పాఠ్యభాగ ఉద్దేశం వ్రాయండి? 2మా

6. ''అసదృశము నమృతంబు నామతించు విధాన'' అర్థ సందర్భం వ్రాయండి? 3మా

7. ''శివతాండవం'' గేయ సారాంశాన్ని వ్రాయండి? 4మా

8. ఈ క్రింది పద్యానికి ప్రతి పదార్థాన్ని వ్రాయండి? 6మా

ఆ దుర్యోధనుఁ డంతమాత్రయును జేయంజాలఁడో కాని, పెం
పేదం గ్రూరత కోర్వరాదు, సిరి నాకేలందునే, గ్రాసవా
సో దైన్యంబులు వచ్చు నా యరయు నీ చుట్టాలకుం, గావునన్
మోదంబందుట గల్గుఁ గౌరవులు నేముం బొంది శ్రీవొందినన్.

-:0:-